## జాతకం

ఓం భూర్భువస్సువః
తత్సవితుః వరేణీయం
భర్గో దేవస్య ధీమహి
ధియో యోనః ప్రచోదయాత్

# గాయత్రి మంత్రం

ఈ సృష్టిలో గాయత్రీ మంత్రము కంటే గొప్పది మరేదీ లేదు. ఇంతటి మహోన్న తమైన మంత్రములో 24 అక్షరాలతో పాటు 24 దేవతమూర్తుల శక్తి దాగి ఉంటుందని పురాణ వచనం. ఈ మంత్రాన్ని త్రికరణ శుద్ధిగా జపించటం వలన ఆ 24 మంది దేవతల ఆశీస్సులు,శక్తియుక్తులు సిద్ధిస్తాయి. ఈ 24 అక్షరాలలో ఉన్న దేవతామూర్తుల పేర్లను తెలుసుకుందామా...

1. తత్ - గణేశ్వరుడు
2. స - నృసింహ భగవానుడు
3. వి - విష్ణుదేవుడు
4. తుః - శివదేవుడు
5. వ - కృష్ణ భగవానుడు
6. దే - రాధా దేవి
7. ణ్యం - లక్ష్మీదేవి
8. భ - అగ్నిదేవుడు
9. ర్గః - ఇంద్రదేవుడు
10. దే - సరస్వతి
11. వ - దుర్గాదేవి
12. స్య - హనుమంతుడు
13. ధీ - పృథ్వీదేవి
14. మ - సూర్యదేవుడు
15. హి - శ్రీరాముడు
16. ధి - సీతామాత
17. యో - చంద్రదేవుడు
18. యో - యమదేవుడు
19. నః - బ్రహ్మదేవుడు
20. ప్ర - వరుణదేవుడు
21. చో - నారాయణుడు
22. ద - హయగ్రీవ భగవానుడు
23. యా - హంసదేవత
24. త్ - తులసీదేవి

మహిమాన్వితమైన ఈ మంత్రాన్ని నేడు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతోంది. గాయత్రీ మంత్రాన్ని జపించడం వల్ల మనశ్శాంతి, సుఖసంతోషాలు వనగూరు తాయి. ప్రపంచ మానవాళి గాయత్రీ మంత్రాన్ని జపించి తరిస్తోంది.

సకల వేద స్వరూపం గాయత్రి దేవి. అన్ని మంత్రాలకు మూల శక్తి ఈ మాత. ముక్త, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలు కలిగిన అయిదు ముఖాలతో, శంఖం, చక్రం, గద, అంకుశం ధరించి దర్శనమిస్తుం ది. ఆది శంకరులు గాయత్రీదేవిని అనంతశక్తి స్వరూపంగా అర్చించారు. ప్రాతః కాలంలో గాయత్రిగానూ, మధ్యాహ్న కాలంలో సావిత్రి గా, సాయం సంధ్యలో సరస్వతిగాను ఈమె ఉపాసకులతో ఆరాధనలు అందుకుంటుంది. ముఖంలో అగ్ని, శిరస్సులో బ్రహ్మ, హృదయంలో విష్ణువు, శిఖపై రుద్రుడు కొలువుంటారని పురాణాలు చెబుతున్నాయి. ఈమెను ధ్యానిస్తే అనంత మంత్ర శక్తి కలుగుతుంది.

న గాయత్ర్యాః పరమంత్రం నమాతుః పరదైవతమ్

అనునది సుప్రసిద్ధమైన వృద్ధవచన ము - అనగా తల్లిని మించిన దైవ ము లేదు. గాయత్రిని మించిన మం త్రము లేదు అని భావము. గాయత్రి మంత్రము మొదటగా ఋగ్వేదము లో చెప్పబడింది. గాయత్రి అనే పద ము 'గయ', 'త్రాయతి' అను పదములతో కూడుకుని ఉన్నది. గయాన్ త్రాయతే ఇతి గాయత్రీ అని ఆదిశంకరులవారు తనభాష్య ములో వివరించారు. 'గయలు' అనగా ప్రాణ ములు అని అర్థము. 'త్రాయతే' అనగా రక్షిం చడం. కనుక ప్రాణములను రక్షించే మం త్రం గాయత్రీ మంత్రం.

వాల్మీకి మహర్షి ప్రతి వేయి శ్లోకాలకు మొదట ఒక్కొక్క గాయత్రి మంత్రాక్షరమును చేర్చి 24 అక్షరములతో 24,000 శ్లోకాలతో శ్రీ మద్రామాయణమును రచించినారు.

**దేవతలు - గాయత్రీ మంత్రాలు...**

**అగ్ని గాయత్రి -**
ఓమ్ మహా జ్వాలాయ విద్మహే అగ్నిదేవాయ ధీమహి, తన్నో అగ్నిః ప్రచోదయాత్.

**ఇంద్ర గాయత్రి -**
ఓమ్ సహస్ర నేత్రాయ విద్మహే వజ్రహస్తాయ ధీమహి, తన్నోఇంద్రః ప్రచోదయాత్.

**కామ గాయత్రి -**
ఓమ్ కామదేవాయ విద్మహే పుష్పబాణాయ ధీమహి, తన్నోనంగః ప్రచోదయాత్.

**కృష్ణ గాయత్రి -**
ఓమ్ దేవకీ నందనాయ విద్మహే వాసుదేవాయ ధీమహి, తన్నోకృష్ణః ప్రచోదయాత్.

**గణేశ గాయత్రి -**
ఓమ్ ఏకదంష్ట్రాయ విద్మహే వక్రతుండాయ ధీమహి, తన్నోదంతిః ప్రచోదయాత్.

**గురు గాయత్రి -**
ఓమ్ సురాచార్యాయ విద్మహే వాచస్పత్యాయ ధీమహి, తన్నోగురుః ప్రచోదయాత్.




డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు,
ఫోన్: 8143383814.
www.padmajaastro.com


మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ......................................
పుట్టిన తేదీ : ......................................
పుట్టిన సమయం : ..............................
పుట్టిన ఊరు (మండలం) : ..................
ప్రశ్న : ......................................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## 7-9-2014 నుండి 13-9-2014 రాశిఫలం



మేషం:Aries( అశ్విని, భరణి, కృత్తిక - 1) : ఈవారం కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసు కుని వాటిని అమలు చేస్తారు. వృత్తిరీత్యా ఆదాయం పెరుగుతుంది. ప్రభుత్వ ఋణం లభిస్తుంది. అధికారంలో ఉన్నటువంటి స్త్రీల నుండి సహాయ సహకారాలు లభిస్తాయి. మీ పిల్లల అభివృద్ధి మీకు గర్వకారణం అవుతుంది. మీ వ్యాపారాభివృద్ధికి ఆశించిన పెట్టుబడులు లభిస్తాయి.



వృషభం:Taurus (కృత్తిక - 2,3,4, రోహిణి, మృగశిర - 1,2): కుటుంబ చికాకులు ఎక్కువగా వుంటాయి. మీ కుటుంబంలోని ఒకరికి మంచి ఉద్యోగం లభిచడం ద్వారా దూర ప్రాంతాలకు వెళ్తారు. సన్నిహితుల నుండి ముఖ్యమైన సమాచారం అందుతుంది. వ్యాపారాభివృ ద్ధికి మీరు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయి.




మిథునం: Gemini (మృగశిర -3,4, ఆరుద్ర, పునర్వసు - 1,2,3):వృత్తి వ్యవహా రాల్లో అభివృద్ధి వుంటుంది. విద్యార్థులు అనుకున్న ఫలితాలు సాధించి పైచదువులకు ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రేమికులు వివాహ విషయంలో ఒక అంగీకారానికి వస్తారు. విదేశీ ప్రయాణా లకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.



కర్కాటకం: Cancer(పునర్వసు -4, పుష్యమి, ఆశ్లేష): తొందరపాటు నిర్ణయాలవల్ల అయినవారితో మాటలు పడాల్సి వస్తుంది.రహస్య వ్యయం వుంటుంది. ఇతరుల చేతిలో మోసపో తారు. మనసులో ఒకవిధమైన ఆందోళన, భయం కలుగుతాయి. అధికారుల నుండి విమర్శలు ఎదుర్కొంటారు. ముఖ్యమైన ప్రయాణాలు వాయిదా పడతాయి.



సింహం:Leo (మఖ, పుబ్బ, ఉత్తర -1):ఆర్థికలాభం కలుగుతుంది. తల్లి తరపు బంధువుల నుండి ఆర్థిక సహకారాలు లభిస్తాయి. ఆధ్యాత్మిక రంగంలో వున్న ప్రముఖ వ్యక్తుల నుండి దీవెనలు అందుకుంటారు. ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకులకు అధిక శ్రమ వుంటుంది. కుటుంబ సమస్యలు పరిష్కరించబడతాయి. అవసరానికి తగిన ధనం లభిస్తుంది.



కన్య:Virgo ( ఉత్తర - 2,3,4, హస్త, చిత్త -1,2):వృత్తిలో మార్పుకోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. తోటి ఉద్యోగులతో ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయి. అధికారంలో వున్న స్త్రీలు మీకు సహకరిస్తారు. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. పాత సమస్యలు పరిష్కారం అవుతూనే కొత్త సమస్యలు వస్తుంటాయి. అత్తవారి తరుపు బంధువుల నుండి విమర్శలు ఎదుర్కొంటారు.



తుల: Libra (చిత్త -3,4, స్వాతి, విశాఖ -1,2,3):పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. మీ ప్రాంతంలో వున్న దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తారు. సొంతపనులపై దృష్టి పెడతారు. కళా రంగంలో వున్నవారికి నూతన అవకాశాలు లభిస్తాయి. విద్యార్థులు కొత్త కోర్సులు నేర్చు కుంటారు. వివాహం కానివారికి వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి.



వృశ్చికం: Scorpio (విశాఖ -4 అనూరాధ, జ్యేష్ఠ):ఉన్నత పదవుల్లో ఉన్నవారితో పరి చయం ఏర్పడుతుంది. ఉద్యోగస్తులకు హోదా పెరుగుతుంది. రాజకీయ నాయకులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రజల సహకారం లభిస్తుంది. వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. దుర్వార్తలు వినాల్సివస్తుంది. గృహంలో నూతన వస్తువులు సమకూర్చుకుంటారు.



ధనుస్సు: Sagittarius (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ -1):ఇరుగు, పొరుగు ఆరితో సఖ్యతగా ఉందురు. వ్యాపారంలో ధనలాభం కలుగును. గొప్ప కీర్తి ప్రతిష్టలు లభించును. ఆత్మవిశ్వాసం పెరుగును. వైద్యశాఖ, దేవాదాయ శాఖ, ఓడ నిర్మాణ ప్రదేశాలనందు పనిచేయు వారికి విశేషంగా రాణిస్తారు. ఆర్థిక విషయాలలో జాగ్రత్తగా వ్యవహరించవలెను.



మకరం: Capricorn (ఉత్తరాషాఢ -2,3,4, శ్రవణం, ధనిష్ఠ -1,2):దైవచింతన పెరు గుతుంది. ఆధ్యాత్మిక రంగంలో వున్న ప్రముఖ వ్యక్తులను కలుసుకుంటారు. కళత్ర సౌఖ్యం తగ్గు తుంది. వాయు లేదా నరాలకు సంబంధించిన వ్యాధులు కలుగుతాయి. స్నేహితులకు సంబంధించిన శుభకార్యాల్లో పాల్గొంటారు. మిత్రులతో కలిసి ప్రయాణం చేస్తారు.



కుంభం:Aquarius (ధనిష్ఠ-3,4, శతభిష, పూర్వాభాద్ర- 1,2,3): శత్రువులతో కల హాలు సంభవిస్తాయి. ఋణదాతల నుండి ఇబ్బందులు, అవమానాలు కలుగుతాయి. ఇతరులకు ఉపయోగపడి వారి వలన మాట పడవలసి వస్తుంది. ఉద్యోగులకు స్థానభ్రంశం కలుగుతుంది. సౌకర్యాలు పెరుగుతాయి. నూతన విషయాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తారు



మీనం:Pisces (పూర్వాభాద్ర -4, ఉత్తరాభాద్ర, రేవతి):శరీరానికి బాధ, మనస్సుకు కష్టం కలుగుతాయి. గృహంలో ప్రశాంత వాతావరణం ఉండదు. పరగృహ నివాసం కలుగుతుంది. ఉద్యోగస్తులకు అధికారుల వలన ఇబ్బందులు వస్తాయి. స్థానచలనం వంటివి సంభవిస్తాయి. వ్యసనాల కోసం అప్పు చేస్తారు. వృత్తిరీత్యా చెడ్డవ్యక్తుల వలన అవమానాలు కలుగుతాయి.


సిద్ధాంతి డా॥ వి.జి. శర్మ, శతాబ్ది పంచాంగకర్త
శ్రీజ్ఞాన సరస్వతి జ్యోతిష్యాలయము
చిలకలగూడ, సికింద్రాబాద్, సెల్ : 9440944132




ఒక మనిషి గొప్పతనం అతని మెదడులో కాదు హృదయంలో ఉంటుంది -మహాత్మాగాంధీ